క్లుప్తంగా

వైరాలో కృతజ్ఞతార్పణ పూజలు



ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తున్న క్రైస్తవులు

వైరా: వైరాలోని సీఎస్ఐ చర్చిలో పాస్టర్ రెవ డెంట్ జి.విజయరాజు నేతృత్వంలో ఆదివారం కృతజ్ఞతార్పణ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘ విశ్వాసులు ఆరాధన ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముఖ్య ప్రసంగీకులు బ్రదర్ సంగీతరావు వాక్యోప దేశం చేశారు. ఈ కార్యక్రమంలో వైరా కాంగ్రెస్ నాయకులు మాళోత్ రాందాస్ నాయక్ స్థానిక పెద్దలు పాల్గొన్నారు

షన్నుభాయ్ క్రికెట్ లీగ్ ప్రారంభం



వైరాలో క్రికెట్ పోటీలు ప్రారంభిస్తున్న వైస్ చైర్మన్ సీతారాములు

వైరా: వైరా మున్సిపాలిటీ పరిధిలోని శ్రీనికేతన్ విద్యాలయం వద్ద నిర్వహిస్తున్న షన్ను భాయ్ క్రికెట్ లీగ్ పోటీలను ఆదివారం వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ ముళ్లపాటి సీతారాము లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన యువకులతో కలిసి కొద్దిసేపు సరదాగా క్రికెట్ ఆడి ఉత్సాహపరిచారు. వైరా పట్టణంతో పాటు చుట్టు పక్కల మండలాలకు చెందిన యువకులు ఈ క్రికెట్ పోటీలలో పాల్గొంటు న్నారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వా హకుడు షేక్ అంజాద్ పాషా, స్థానిక పెద్దలు పాల్గొన్నారు.

బీజేపీలో చేరికలు

మధిర: మధిర ముస్లిం కాలనీలో షేక్ జానీ ఆధ్వర్యంలో బీజేపీ మధిర నియోజకవర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు సమక్షంలో 15 ముస్లిం కుటుంబాలు ఆదివారం బీజేపీలో చేరాయి. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ.. కేంద్రంలో మోదీ ప్రవేశపెడు తున్న పథకాల పట్ల ఆకర్షితులై బీజేపీలోకి చేరు తున్నారని తెలిపారు. పార్టీలో చేరిన వారికి బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానిం చారు. ఈ సందర్భంగా వారిని అభినందిం చారు. బీజేపీలోకి చేరిన వారిలో షేక్.జానీ, మౌలాలి, బాజీ, ఎండీ.మహ్మద్, దస్తగిరి, సుభాని, అలీమ్, నాగేంద్రబాబు, నజీర్, అం జు, నాజీ, మీనాకుమారి ఉన్నారు. ఈ కార్యక్ర మంలో బీజేపీ దళిత మోర్చా రాష్ట్ర కార్యదర్శి పెరుమాళ్లపల్లి విజయరాజు, జిల్లా కార్యదర్శి చిలువేరు సాంబశివరావు, జిల్లా అధికార ప్రతినిధి రామిశెట్టి నాగేశ్వరరావు, పట్టణ అధ్య క్షుడు పాపట్ల రమేష్, ఉపాధ్యక్షుడు పెరుమాళ్ల పల్లి మోహన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

దోమ తెరలు పంపిణీ



గొత్తికోయలకు దోమ తెరలు పంపిణీ చేస్తున్న దృశ్యం

తల్లాడ: మండలంలోని కొత్త మేడేపల్లి గ్రామా నికి చెందిన గొత్తి కోయల కుటుంబాలకు ఆదివారం దోమ తెరలు పంపిణీ చేశారు. రామానుజవరం గ్రామ పంచాయతీకి చెందిన బొగ్గుల రామక్రిష్టారెడ్డి, వెంకట్రావమ్మ దంప తుల వివాహ మహోత్సవం సందర్భంగా రామానుజవరం సర్పంచ్ శీలం కోటారెడ్డి ఆధ్వ ర్యంలో 150 దోమ తెరలను అందజేశారు. గర్భిణులు, బాలింతలకు పల్లీలు, బెల్లం, పప్పు చెక్క, స్వీట్స్, కేకులు, అందజేశారు. ఈ కార్యక్ర మంలో యన్నం శ్రీనివాసరెడ్డి, శ్రీనివాస్, సైదమ్మ, గొత్తి కోయలు పాల్గొన్నారు.

బంజారాల ఆరాధ్యుడు సేవాలాల్ మహరాజ్

కారేపల్లి: బంజారాల ఆరాధ్యుడు సంత్ సేవాలాల్ మహరాజ్ అని హైదరాబాద్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ భూక్యా రవీందర్ అన్నారు. ఆదివారం మండలంలోని మాణిక్యారం గ్రామ పంచాయతీ రూప్లాతండా గ్రామంలో.. ఘనం గా సంత్ సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా స్వగ్రామానికి వచ్చిన సీఐ రవీందర్ గ్రామస్తులతో కలిసి బం జారాల సాంప్రదాయమైన బోగ్ బండారో కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అంతకుముందు సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం సెలవు దినాన్ని ప్రకటించాలని ఆయన కోరారు. ఈ కార్యక్ర మంలో గ్రామ పెద్దలు, గ్రామానికి చెందిన ప్రభుత్వ ఉద్యోగస్తులు, ప్రజలు పాల్గొన్నారు.

వైకుంఠధామం.. అలంకారప్రాయమేనా..!

- విద్యుత్, నీటి సౌకర్యం లేక నిరుపయోగం
- లక్షల రూపాయలు వృథా
- ప్రారంభానికి నోచుకోని నిర్మాణాలు..
- పట్టించుకోని అధికారులు



పెద్దమండవలో నిరుపయోగంగా వైకుంఠధామం

ముదిగొండ: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రతీ గ్రామంలో వైకుంఠధామాలను నిర్మించింది. ఈ పథకం ద్వారా పల్లెల్లో ఇబ్బందులు లేకుండా ప్రజలకు అందుబాటులో ఉండేవిధంగా ముదిగొం డ మండలంలో 25 పంచాయతీల్లో ఒక్కొక్క గ్రామ పంచాయతీకి రూ.12.50 లక్షలు ఖర్చు చేసి నిర్మా ణాలు చేపట్టారు. నిర్మాణాలు పూర్తి చేసి సంవత్స రాలు గడుస్తున్నా, వినియోగంలోకి రావడం లేదు. వెంకటాపురంలో వైకుంఠధామం నిర్మాణం చేప ట్టారు. దానికి దారి లేకపోవడంతో ఎన్నెస్పీ కాలువపై వెళ్లేందుకు వీలులేకుండా పోయింది. కొం తమంది దానిని వినియోగించడం లేదు. గంధసి రిలో మున్నేరు ప్రాంతాన నిర్మించిన దాంట్లో ఒక్క ఏడాదే.. వినియోగించారు. గోకినేపల్లి, ఖానాపురం లో నిర్మించిన దానికి విద్యుత్ సౌకర్యం కల్పించ లేదు. పెద్దమండవలో నిర్మించి నిరుపయోగంగా తాళ్లాలు వేసి ఉంది. ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పించి నిర్మాణాలు చేపట్టిన చోట్ల ప్రజల అవ గాహన లేక ఉపయోగించడం లేదని కొంత మంది వాదన. గతంలో శ్మశానవాటికకు వెళ్లాలంటే స్థలాల దగ్గర, ఘర్షణలు చోటు చేసుకునేవి. మరికొంత మంది తమ పొలాల్లోకి వెళ్లేవారు. పూర్తైన చోట్ల ఎం దుకు వినియోగించడం లేదని అధికారులు తలప ట్టుకుంటున్నారు. గ్రామాల్లో కొంతమంది సెంటి మెంటల్‌గా అభిప్రాయపడుతున్నారని ఆరోపణలొ చ్చాయి. అధికారులు గ్రామాలవారీగా అవగాహన కల్పించాల్సిన అవసరముందని వాపోతున్నారు. ఇప్పటికైనా పూర్తిచేసిన వైకుంఠధామాలను వినిగం లోకి తీసుకురావాలని కోరుతున్నారు.

ఏడాది నుంచి ప్రారంభం కాలేదు..



పెద్దమండవ గ్రామంలో గత ఏడాది ఇక్కడ వైకుంఠధామం పూర్తి చేసినప్పటికీ వినియోగం లోకి రాలేదు. అన్ని ఏర్పాట్లు చేసి సమకూర్చాం, ఇంకా ప్రారంభం కాలేదు. గ్రామంలో అందరికీ తెలియప రిచాం. ఈ సారి వినియోగంలోకి తీసుకువస్తాం.

– కోడే నరసింహారావు, ఉపసర్పంచ్, పెద్దమండవ

వినియోగించుకోవచ్చు..



25 గ్రామపంచాయతీల్లో వైకుంఠధామాల నిర్మాణాలు చేపట్టాం. చాలా చోట్ల వినియో గిస్తున్నారు. కొన్ని చోట్ల ప్రారం భం కాకపోయిన వినియోగిం చుకోవచ్చని ప్రజాప్రతినిధులకు తెలియజేశాం. కొన్ని గ్రామాల్లో అధికారులు, ప్రజాప్రతినిధుల ద్వారా అవగాహన కల్పించాం.

– శ్రీనివాసరావు, ఎంపీడీఓ, ముదిగొండ

ప్రజలు మార్పు కోరుతున్నారు



రాహుల్ సందేశయాత్ర కరపత్రాన్ని అందిస్తున్న సంభాని చంద్రశేఖర్

సత్తుపల్లి: కేంద్ర, రాష్ట్ర ప్రజా వ్యతిరేక విధానాలతో ప్రజలు మార్పు కోరుతున్నారని మాజీ మంత్రి సం భాని చంద్రశేఖర్ అన్నారు. హాథ్ సే హాథ్ జోడో అభిమాన్ యాత్ర పట్టణంలోని ఎన్టీఆర్‌నగర్, వెంగ ళరావునగర్, గాంధీనగర్, జవహర్‌నగర్‌లలో కాంగ్రెస్ పార్టీ జెండాలను ఆదివారం ఆవిష్కరిం చారు. గడప గడపకు వెళ్లి రాహుల్‌గాంధీ సందేశ యాత్ర కరపత్రాలను అందించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను తెలుసుకొని పేదరికం నిర్మూలన చేయటానికే రాహుల్‌గాంధీ భారత్ జోడో యాత్ర చేశారన్నారు. బీజేపీ మతతత్వం పార్టీ అని, బీఆర్ఎస్ పేదల వ్యతిరేక పార్టీఅని, ఈ రెండు పార్టీలకు బుద్ధి చెప్పా లన్నారు. వరంగల్ డిక్లరేషన్‌ను తూచా తప్పకుండా పాటిస్తామన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు కొత్రపాటి సాల్మన్‌రాజు, గోళ్ల అప్పారావు, కృష్ణకుమారి, కె.కిరణ్, కాలం కృష్ణ, హలావత్ వెంకటేశ్వర్లు, పెద్దబోయిన దుర్గా ప్రసాద్, ఎస్‌కె నజీర్, నాగుమీర, కుమారి, సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

మండలంలో తమ్మినేని పర్యటన..



సావిత్రమ్మ చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న తమ్మినేని వీరభద్రం

కొణిజర్ల: మండలంలోని సిద్దిక్ నగర్ గ్రామం లో పలు కుటుంబాల వారిని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ఆదివారం పరామర్శించారు. తెలంగాణ రైతు సంఘం మండల కార్యదర్శి యరమల మాధవరెడ్డి తల్లి సావిత్రమ్మ మృతి చెందడంతో ఆ కుటుం బాన్ని పరామర్శించి సావిత్రమ్మ చిత్రపటం వద్ద నివాళులు అర్పించారు. ఆదే గ్రామానికి చెందిన సొసైటీ మాజీ వైస్ చైర్మన్ శాకం కృష్ణా రెడ్డి అనారోగ్యంతో బాధ పడుతుంటే ఆయ నను పరామర్శించి ఆయన ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు వీరభద్రం, మండల కార్యదర్శి కుటుం బరావు, నాయకులు చలపతిరావు, నర సయ్య, రామారావు, వెంకటరెడ్డి, కాటయ్య, మైబు, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

రవికుమార్ కుటుంబానికి పరామర్శ..



రవికుమార్ కుటుంబాన్ని పరామర్శిస్తున్న టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రవి

సత్తుపల్లిరూరల్: పెనుబల్లి మండలం వీఎం బంజరు జిల్లా పరిషత్ పాఠశాలలో ఉపాధ్యా యుడిగా పని చేస్తున్న జి.రవికుమార్ మాతృ మూర్తి దుర్గమ్మ ఇటీవల మృతి చెందారు. ఆదివారం టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సీహెచ్ రవి సత్తుపల్లి పట్టణంలోని జి.రవికుమార్ స్వగృహంలో కుటుంబ సభ్యు లను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట టీఎస్‌యూటీఎఫ్ మండల నాయకులు ఉన్నారు.

జట్ల శేషారత్నానికి నివాళి

కొణిజర్ల: మండలంలోని లక్ష్మీపురం గ్రామా నికి చెందిన సీపీఎం సీనియర్ నాయకురాలు జట్ల శేషారత్నం ఆదివారం మృతి చెందారు. ఆమె మృతదేహాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, కార్యదర్శివర్గ సభ్యులు మాచర్ల భారతి, బొంతు రాంబాబు, జిల్లా కమిటీ సభ్యుడు తాళ్లపల్లి కృష్ణ తదితరులు సందర్శించి మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులు అర్పించారు. శేషారత్నం మృతికి సీపీఎం మండల కార్యదర్శి చెరకుమల్లి కుటుంబరావు, చింతపల్లి ప్రసాద్, జట్ల రవి తదితరులు నివాళులు అర్పించారు.



శేషారత్నం మృత దేహం వద్ద నివాళులు అర్పిస్తున్న సీపీఎం నాయకులు

కేసీఆర్‌ది నిరంకుశ పాలన



మాట్లాడుతున్న చిలివేరు సాంబశివరావు

ఎర్రుపాలెం: రాష్ట్రంలో సీఎం కేసీఆర్ నిరంకుశ పాలన కొనసాగిస్తున్నారని బీజేపీ జిల్లా కార్యదర్శి చిలివేరు సాంబశివరావు విమర్శించారు. ఆదివారం మండల కేంద్రంలో స్ట్రీట్ కార్నర్ సమావేశాల్లో భాగంగా ప్రజా గోస – బీజేపీ భరోసా కార్యక్రమా న్ని నిర్వహించారు. తెలంగాణాలో బీఆర్ఎస్ ప్రభుత్వం సాగిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను గ్రామాల్లో బీజేపీ కార్యకర్తలు, నాయకులు వివరిస్తూ ఎండగట్టాలని కోరారు. దేశవ్యాప్తంగా బీజేపీ ఆధ్వ ర్యంలో ప్రధాన నరేంద్రమోదీ చేస్తున్న ప్రజారంజక పాలనకు ప్రజలు మంచి మార్కులు వేస్తున్నారని చెప్పారు. రాష్ట్రంలో బీజేపీ ప్రభుత్వం వస్తేనే ప్రజలకు గోస తీరుతుందని, ప్రజలకు అండగా బీజేపీ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్ర మంలో మండల కమిటీ అధ్యక్షుడు ముక్కపాటి శ్రీనివాసరావు నాయకులు రామిశెట్టి నాగేశ్వరరావు, దేవరకొండ కోటేశ్వరరావు, పుప్పాళ్ళ చంద్రమౌళేశ్వ రరావు, మిర్యాల నాగేశ్వరరావు, పాపట్ల రమేష్, కోటపాటి ధర్మారావు, మల్లెల మోహన్‌రావు, నం ద్రు అజిత్, వేమా ఏడుకొండలు, మిర్యాల వెంకటే శ్వరరావు తదితరులు ఉన్నారు.

ప్రజల గోసను తీర్చేందుకే బీజేపీ భరోసా యాత్ర



కరపత్రాలతో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

తల్లాడ: ప్రజల గోసను తీర్చేందుకే బీజేపీ భరోసా యాత్రను చేపట్టిందని బీజేపీ ఖమ్మం పార్లమెంటరీ కన్వీనర్ సంబూరి రామలింగేశ్వరరావు అన్నారు. మండలంలో మల్లవరం గ్రామంలో బీజేపీ భరోసా యాత్రను ఆదివారం ప్రారంభించి మాట్లాడారు. అన్ని గ్రామాల్లో యాత్రను కొనసాగించి ప్రజల బాధలను తెలుసుకొని వారికి భరోసానిస్తున్నామని తెలిపారు. బీజేపీసీ గ్రామ గ్రామాన బలోపేతం చేయటమే లక్ష్యంగా పని చేస్తున్నట్లు తెలిపారు. బీఆర్ఎస్‌తో ప్రజలు విసిగిపోయారని, కుటుంబ పాలన సాగిస్తున్నారని తెలిపారు. బీజేపీ రాష్ట్రానికి కోట్ల నిధులు కేటాయిస్తుంటే తెలంగాణాకు నిధు లివ్వడం లేదని చెప్పడం మంత్రుల అవివేకమన్నారు. ఈ కార్యక్రమంలో నియోకవర్గ కన్వీనర్ వీర్రాజు, తేజావత్ బాలాజీ నాయక్, తొండపు మదు, గొల్ల మందల సురేష్, రాయల రమేష్, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



సమ్మేళనంలో పాల్గొన్న పూర్వ విద్యార్థులు

కల్లూరు రూరల్: మండలంలోని చిన్నకోరుకొండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా జరిగింది. 1964 – 65 సంవత్సరం 10వ తరగతి చదివిన విద్యా ర్థుల నుంచి 1994 వరకు చదివిన పూర్వ విద్యార్థులు ఒకే వేదికపై కలుసుకున్నారు. ఒకరికొకరు పలకరిం చుకొని పాత జ్ఞాపకాలను నెమరవేసుకున్నారు. ఇం దులో అనేక మంది డాక్టర్లు, ఇంజనీర్లు, ఉపాధ్యాయ లు, వివిధ ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తుండగా మరికొం తమంది రిటైర్డు అయినారు. కొంత మంది వ్యాపా రాల్లో స్థిరపడ్డారు. మరికొంతమంది వ్యవసాయం, రాజకీయ రంగాల్లో రాణిస్తున్నారు. ఇక్కడ చదువు తున్న మెరిట్ విద్యార్థులకు ఆర్థిక సాయం అందిం చాలని, అదేవిధంగా సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టాలని పూర్వ విద్యార్థులు నిర్ణయించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్‌గా రిటైరైన ఈవూరి నర్సింహారావు పూర్వ విద్యార్థుల అసోసియేషన్ అధ్య క్షుడిగా, కల్లూరు జెడ్పీటీసీ సభ్యుడు కట్టా అజయ్‌కు మార్ ప్రధాన కార్యదర్శిగా, బూదాటి నారపరెడ్డి ఉపాధ్యక్షుడిగా, కుమ్మరి పెద్ద నర్సింహారావు కోశాధి కారిగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పలువురిని ఘనంగా సన్మానించారు.

పూర్వ విద్యార్థి సంఘం సేవలు అభినందనీయం



జెడ్పీ చైర్మన్ కమల్‌రాజ్‌ను సన్మానిస్తున్న పూర్వ విద్యార్థి సంఘం సభ్యులు

మధిర: పట్టణంలోని తేళ్ల వసంతయ్య ప్రభుత్వ ఉన్నత పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం చేస్తున్న సేవలు అభినందనీయమని జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ తెలిపారు. పాఠశాల ఆవర ణలో ఆదివారం జరిగిన పూర్వ విద్యార్థి సంఘం వార్షిక సమ్మేళనంలో జెడ్పీ చైర్మన్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఎన్నో ఏళ్లుగా ఎంతోమంది పేద విద్యార్థులకు పూర్వ విద్యార్థి సంఘం అండగా నిలుస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా తేళ్ల వసం తయ్య విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. పూర్వ విద్యార్థి సంఘం సభ్యులు జెడ్పీ చైర్మన్‌ను శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజే శారు. కార్యక్రమంలో పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, పూర్వ విద్యార్థి సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మానవత్వం చాటుకున్న చికెన్ సెంటర్ యజమాని



వృద్ధురాలిని అన్నం ఫౌండేషన్‌కు తరలిస్తున్న దృశ్యం

కల్లూరు: పట్టణంలో కప్పలబంధం రోడ్డుకు ఎదురు గా ఉన్న సాంబ చికెన్ సెంటర్ వద్ద మతిస్థిమితం లేని కొప్పుల అచ్చమ్మ అనే వృద్ధురాలు వారం రోజులుగా అక్కడే ఉంటుంది. ఈ క్రమంలో చికెన్ సెంటర్ యజమాని సాంబశివరావు ఆమెకు మూడు పూటల భోజనాన్ని అందించి వసతి ఏర్పాటు చేశారు. పూర్తి వివరాలు తెలియనందున ఆమెను ఎస్సై రఘు, చికెన్ సెంటర్ యజమాని శ్రీనివాస రావు, క్రాంతి ట్రాన్స్‌పోర్ట్ యజమాని నర్సిరెడ్డి అన్నం ఫౌండేషన్‌కు సమాచారం అందించారు. దీం తో ఫౌండేషన్ నిర్వాహకుడు అన్నం శ్రీనివాసరావు అక్కడకు చేరుకొని వృద్ధురాలిని తీసుకెళ్లారు. ఈ క్రమంలో వృద్ధురాలికి పలువురు ఆర్థిక సాయం అందించారు.

నేటి నుండి వ్యాకులమాత దేవాలయ వజ్రోత్సవాలు

ఎర్రుపాలెం: మండలంలోని బనిగండ్లపాడు గ్రామంలోని వ్యాకులమాత దేవాలయ వజ్రోత్స వాలను ఈ నెల 13 నుంచి 15 వరకు నిర్వహించను న్నట్లు చర్చి ఫాదర్ తలపనేని ఆంతోని ఆదివారం తెలిపారు. ఈ మేరకు అన్ని ఏర్పాట్లు పూర్తైయ్యాయ న్నారు. ఈ దేవాలయం నిర్మించి 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఆలయాన్ని పున :నిర్మించి పూర్వ వైభవం తీసుకుచ్చే దిశగా ఈ వేడు కలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పతాక ఆవిష్కర ణ, వ్యాకులమాత స్వరూపంతో గ్రామ పుర వీధు ల్లో ఊరేగింపు కార్యక్రమం, చిన్నారులతో నృత్య ప్రదర్శనలుంటాయని వివరించారు. ఈ కార్యక్ర మానికి ముఖ్య అతిథిగా వరంగల్ పీఠాధిపతి ఉడు ముల బాల, ఖమ్మం పీఠాధిపతి గోవింద్ జోజిలు విచ్చేసి సమష్టి దివ్య బలిపూజ చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమానికి క్రైస్తవులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఫాదర్ ఆంతోని కోరారు.

నేడు తల్లాడలో 'కంటి వెలుగు'ప్రారంభం

తల్లాడ: తల్లాడలో సోమవారం కంటి వెలుగు కార్య క్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు మండల వైద్యాధికారి రత్న మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. కంటి వెలుగు కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ పాట్టేటి సం ధ్యారాణి ప్రారంభిస్తారని, ముఖ్య అతిథులుగా ఎం పీపీ దొడ్డా శ్రీనివాసరావు, జెడ్పీటీసీ దిరిశాల ప్రమీల, ఎంపీటీసీలు, అధికారులు పాల్గొంటారని తెలిపారు. మొత్తం 37 రోజుల పాటు తల్లాడ, నారాయణపురం, ఎన్టీఆర్ నగర్, గాంధీనగర్ తం డా గ్రామాల్లో కంటి వెలుగు కార్యక్రమం ఉంటుం దని, మొదటి దఫాగా తల్లాడ రైతు వేదికలో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభమౌతుందని పేర్కొ న్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని వైద్యాధికారి సూచించారు.

అటెన్షన్ ప్లీజ్

రక్షణ రాళ్లపాలు



ముదిగొండలోని గ్రానైట్ రాళ్లను పెద్ద పెద్ద కంటైనర్లలో, లారీలలో ఖమ్మం - కోదాడ ప్రధాన రహదారిపై తరలించడం పరిపాటిగా మారింది. టన్నుల కొద్దీ బరువు.. త్రిశంకు స్వర్గంలో వేలాడుతున్నట్లు బండరాళ్లు.. ఎలాంటి భద్రతా చర్యలు తీసుకోని ఆ వాహనాలు యమ దూతల్లా దారి మధ్యలోంచి దూసుకొస్తుంటే వాటి ముందూ వెనుక ఉన్న ప్రయాణికులు బిక్కు బిక్కుమంటున్నారు. రాళ్లను తరలించే సమయాల్లో వాటికి ఇనుప చైన్లు, రక్షణ చర్యలు తీసు కోవాలి. అలా చేయకపోవడంతో ప్రమాదం జరిగే అవకాశాలు ఉన్నాయి. ఆర్డీఓ, మైనింగ్, పోలీస్ అధికారులు పట్టించుకోకపోవడంతో పలు విమర్శలకు తావిస్తోంది. ముదిగొండ పోలీస్ స్టేషన్ ముందునుంచే రోజూ ఇలాంటి భారీ రాళ్ల తరలింపుతో పాటు, నిర్లక్ష్యంగా, పరిమితికి మించి తరలించే భారీ వాహనాలను అరికట్టాలని, ప్రమాదాలు జరగకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు. - ముదిగొండ

ప్రశ్నించాల్సిన అధికారి : సంజయ్‌కుమార్, మైనింగ్ ఏడీ, ఖమ్మం

సెల్ నంబర్ : 9603134117

కల్లూరు ప్రభుత్వాస్పత్రికి మహర్దశ

- నూతన భవన నిర్మాణాలకు రూ.11 కోట్లు మంజూరు
- ఆరుగురు ప్రత్యేక విభాగాల వైద్యులు, నలుగురు జనరల్ వైద్యులు
- ఎమ్మెల్యే సండ్ర కృషితో కమ్యూనిటీ హెల్త్ సెంటర్



కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌గా అప్‌గ్రేడ్ అయిన కల్లూరు ప్రభుత్వ ఆస్పత్రి

కల్లూరు: కల్లూరు ప్రభుత్వాస్పత్రికి మహర్దశ పట్టనుంది. జలగం వెంగళరావు ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో 1975లో 30 పడకల ఆస్పత్రిని నిర్మించి ప్రారంభించారు. అప్పటి నుంచి మండ లానికి సేవలందించిన ప్రభుత్వాస్పత్రి చెన్నూరులో నూతనంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని నిర్మించ డంతో కల్లూరులో 30 పడకలు ఉన్న ఆస్పత్రి డీగ్రేడ్ అయ్యి 6 పడకలుగా మారింది. సుమారు 70వేల జనాభా గల కల్లూరు మండలంలో కల్లూరు ప్రాథ మిక ఉన్నత ఆరోగ్య కేంద్రంలో 6 పడకలు ఉండటం ఇబ్బందికరంగా మారింది. కల్లూరు పట్టణ కేంద్రం లో గతంలో రోజుకు 300 నుంచి 400లకు పైగా ఓపీ ఉండేది. పూర్తి స్థాయిలో వైద్యులు అందుబాటులో లేక పోవడం, ఎక్స్‌రే ప్లాంట్ ఉన్నా రేడియోగ్రాఫర్ పోస్టు అందుబాటులో లేకపోవడం, గైనకాలజిస్టు లేక పోవడం సమస్యగా మారింది. దీంతో ప్రజలు ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య దృష్టికి సమస్యలు తీసుకెళ్లడంతో ఆయన ఇటీవల మంత్రి హరీష్‌రావు నియోజకవర్గ పర్యటనలో భాగంగా కలిసి వినతి అందించారు. దీనికి స్పందించిన మంత్రి హరీష్‌రావు నిధులు మంజూరుకు కృషి చేశారు. దీం తో కల్లూరు ప్రభుత్వాసుపత్రి వైద్య ఆరోగ్యశాఖ నుంచి వైద్య విధాన పరిషత్‌కు అప్‌గ్రేడ్ అయ్యింది. శిథిలావస్థకు చేరిన భవనాలను తొలగించి నూతన భవనాల నిర్మాణం కోసం రూ. 11 కోట్లు మంజూరు చేయడం జరిగింది.

త్వరలో పనులు ప్రారంభించనున్నారు..

కల్లూరు ప్రభుత్వాసుపత్రి అప్‌గ్రేడ్ అయిన నేపథ్యం లో నూతన భవనం నిర్మాణం పూర్తి కాగానే ఆసుప త్రిలో 10 మంది వైద్యులు అందుబాటులోకి రాను న్నారు. గైనకాలజిస్టు, చిన్న పిల్లల వైద్య నిపుణులు, దంత వైద్యులు, ఆర్థోపెడిక్, ఎనస్తీయా, సర్జరీ తదితర ప్రత్యేక నిపుణులతో పాటు జనరల్ మెడికల్ ఆఫీసర్లు నలుగురు మొత్తం 10 మంది వైద్యులు, పూర్తి స్థాయిలో సిబ్బంది అందుబాటులో ఉంటారు.

ప్రక్రియ నడుస్తుంది..



కల్లూరు ప్రభుత్వాస్పత్రి అప్ గ్రేడ్ అయ్యి వైద్య విధాన పరిష త్‌లోకి వెళ్ళి కమ్యూనిటి హెల్త్ సెంటర్‌గా మారునుంది. దీనికి సంబంధించిన ప్రక్రియ నడు స్తుంది. నూతనంగా భవన నిర్మాణాలు జరగాల్సి ఉంది. నిర్మాణాలు పూర్తి కాగానే ఆస్పత్రికి వైద్యులు, సిబ్బంది పూర్తి స్థాయిలోకి వచ్చే అవకాశం ఉంది.

– డాక్టర్ వరకా నవ్యకాంత్, మెడికల్ ఆఫీసర్